SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ప్రముఖ మాస పత్రిక
భారతి
త్రవంతి

303982

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 6—3—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 నం. 331 6 పుటలు 16 పైసలు కర్నాటకలో 2 పైసలు విత్రం 18 పైసలు

రాష్ట్రం మొత్తంమీద తొలిరోజు పోలింగ్‌లో వదింతల మందగమన

మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నానికి ఉధృతమైనట్లు వార్తలు

కొత్తపద్ధతి ఓటింగ్‌వల్ల పోలు ఆలస్యం : ఓటర్లకు చికాకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5 :

ఆంధ్ర శాసనసభకు నేటి ఉదయం 144 నియోజకవర్గాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమై, మధ్యాహ్నానికి జోరుగా సాగింది.

వోటరులో మహిళ అధిక సంఖ్య వచ్చి వోటు వేసినట్లు అని జిల్లాల నుంచి వార్తలు వచ్చాయి.

ఉదయం పోలింగ్ 20 శాతం మొదలు 35 శాతంవరకు వున్నట్లు తెలుస్తున్నది.

కొత్త పద్ధతిని వోటు చేయడానికి ఒక్కొక్క వోటరుకు ఒకటిన్నర నిముషం చొప్పున ఆరంభంలో పట్టినట్లు వార్తలు వచ్చాయి.

వోటర్ల జాబితాలలో లోపాలు వున్నందున, గత ఎన్నికలలో వోటుచేసిన పెక్కుమందికి, ఈ ఎన్నికలో వోటుచేసే అవకాశం లేకుండా పోయినట్లుగా కూడా వార్తలు వచ్చాయి.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో పోలింగ్ ఉదయంనుంచి జోరుగా సాగినట్లు వార్తలు వచ్చాయి. ఉదయం 10 గంటలకే 20 శాతం వోట్లు పోలు జరిగాయి. ఇక్కడ కూడా పెక్కుబూత్‌లవద్ద మహిళలు పురుషుల కంటే హెచ్చు సంఖ్యలో వున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర శాసనసభకు నేడు జరిగిన ఎన్నికలలో మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. ఒక్క వరుచూరు నియోజకవర్గంలోని చినగంజాం గ్రామంలో పోలీసు కాల్పుల వల్ల ఒక వ్యక్తి మరణించడం, యిద్దరు గాయపడటం జరిగింది. సంపర్కంలో కాంగ్రెసు అభ్యర్థి కూడా దెబ్బ తిన్నారు.

వివిధ నియోజక వర్గాలలో నూటికి 35 నుండి 50 మంది వరకు వోట్లు వేశారు. కొన్ని చోట్ల 60 మంది డెబ్బై మంది వరకు కూడా వోట్లు వేశారు. రాజధాని నగరంలో మొత్తం మీద వోటర్లలో అంత ఉత్సాహం కనిపించలేదు. నేడు ఎన్నిక జరుగవలసి ఉన్న తొమ్మిది నియోజక వర్గాలలో అధికారంలో ఉన్న కాంగ్రెసుపక్షం యిద్దరికే పోటీ లేకుండా గెలుపు సంపాదించింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పోటీ చేస్తున్న మంథని నియోజక వర్గంలో నేటి సాయంత్రం ఆరు గంటలకు అందిన వర్తమానాన్నిబట్టి 50 నుండి 55 శాతం దాకా పోలింగు జరిగినట్లు, అది ప్రశాంతంగా ఉన్నట్లు, రాజధానికి వర్తమానం వచ్చింది. కాంగ్రెసు గెలుపు ఖాయమని, ముఖ్యమంత్రి విజయం తథ్యమని చెబుతున్నారు.

పరిశ్రమల మంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు పోటీ చేస్తున్న కరీంనగర్ నియోజక వర్గంలో 40 నుండి 45 శాతం వరకు వోట్లు పోలయాయి.

సిరిసిల్ల నియోజక వర్గంలో మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు పోటీ చేస్తున్న చోట 60 శాతం వోట్లు పడ్డాయి. మెదక్‌లో 30 నుండి 32 శాతం, హుజూరాబాద్‌లో 45 శాతం వోట్లు పడ్డాయి.

కరీంనగర్ జిల్లా యిందుర్తి నియోజక వర్గం పంచాయితీ సమితి అధ్యక్షుని కొట్టి నందుకు అయిదుగురు మితవాద కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ పెంచికల బసిరెడ్డి పోటీ చేస్తున్న పులివెందుల నియోజక వర్గంలో పోలింగు చురుకుగా జరిగింది. కడప జిల్లాలో కూడా ప్రశాంతంగా పోలింగు జరిగినట్లు యిక్కడకు వచ్చిన వర్తమానం తెలుపుతున్నది.

కర్నూలుజిల్లా కర్నూలు నియోజక వర్గంలో నూటికి 45, పత్తికొండ 60, ఆళ్లగడ్డ, ఎమ్మిగనూరు 60, నంద్యాల 70 శాతం వోట్లు పోలయ్యాయి.

చిత్తూరుజిల్లా

చిత్తూరుజిల్లాలో రవాణాశాఖ మంత్రి పోటీ చేస్తున్న నగరి నియోజకవర్గంలో, శ్రీమతి అనసూయాదేవి పోటీ చేస్తున్న తంబళ్లపల్లి శ్రీమతి సుందరమ్మ పోటీ చేస్తున్న పుంగనూరు నియోజక వర్గంలో పోలింగు ప్రశాంతంగా జరిగింది. పుత్తూరు నియోజక వర్గంలో కాంగ్రెసు మితవాద కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పీలేరు, తిరుపతి, కుప్పం, నియోజక వర్గాలలో కాంగ్రెసు, స్వతంత్ర అభ్యర్థులకు పోటీ తీవ్రంగాఉంది.

కృష్ణా జిల్లా

కృష్ణా జిల్లాలో ఎన్నికలకు వెళ్లిన విజయవాడ తూర్పు, నందిగామ, నూజివీడు, గన్నవరం, గుడివాడ, కైకలూరు, మల్లేశ్వరం, నియోజక వర్గాలలో నూటికి 60 వోట్లు దాటాయి.

గన్నవరంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాల మధ్య, మల్లేశ్వరంలో కాంగ్రెసు తిరుగుబాటు, కాంగ్రెసుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది.

మిగతా నియోజక వర్గాలలో కాంగ్రెసుకు అనుకూలంగా వోటర్లు ఉన్నారని ఇక్కడకు వచ్చిన వర్తమానం చెబుతున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పోటీ చేస్తున్నకూచినపూడినియోజకవర్గంలోను మరి తొమ్మిది నియోజక వర్గాలలోనుమొత్తం మీద పోలింగ్ చురుకుగానే ఉంది.

విశాఖపట్నంలో

విశాఖపట్నం గ్రామీణ నియోజకవర్గంలో నేటి ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. వివిధ పోలింగ్ బూత్‌లలో పరిస్థితి చూడగా 15—20 వోట్లకు మించి పోలు కావడం లేదని తెలియ వచ్చింది.

గత సాధారణ ఎన్నికలలో వోటు చేసిన వారు పెక్కుమందికి, ఇప్పుడు వోటర్ల జాబితాలో తమ పేర్లు లేనందున తిరిగి వెళ్ళి పోవలసి వచ్చింది.

వోట్లు వేయడంలో మహిళలలో పూర్తి

(మిగతా 2 వ పేజీలో)



విజయవాడ తూర్పు నియోజక వర్గంలో ముత్యాలంపాడు పోలింగ్ బూత్‌వద్ద వోటు వేయడానికి వరుసగా నిలబడివున్న మహిళలు.

'కొత్త కాంగ్రెసులో చేరిన నాకు టిక్కెట్టు ఇవ్వలేదు, అందుకనే ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నాను. ఆమె అభ్యర్థిని ఎదుర్కొంటున్నా శ్రీమతి ఇందిరాగాంధిగారి ఆశయాలకోసమే, విధానాలకోసమే కృషి చేస్తాను'

గోదావరి జిల్లా ఎన్నికల ప్రచార సభలో చవాన్ ప్రసంగం

జిల్లేర, మార్చి 5 : మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై పార్లమెంటు ఒకనిర్ణయంచేయగలదని, దానికి అన్ని వర్గాల వారు కట్టుబడి వుండాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు యిచ్చట ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

సి. పి. ఐ అభ్యర్థి శ్రీ కృష్ణ మెన్నేకు మద్దతుగా ఏర్పాటు అయిన ఎన్నికల ప్రచార సభలో శ్రీ చవాన్ ప్రసంగించటానికై నేడు ఆయన విమానంలో యిచ్చటకు వచ్చారు. బెల్గాం నగరంలో సి పి. ఐ. అభ్యర్థికి కొత్త కాంగ్రెసు మద్దతు యిస్తున్నది

చినగంజాంలో పోలీస్ కాల్పులు: ఒకని మృతి

—ఎన్నికల కొట్లాట సందర్భంగా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : ఒంగోలుజిల్లా వరుచూరు నియోజక వర్గంలోని చినగంజాం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని, స్వతంత్రంగా పోటీ చేస్తున్న అభ్యర్థిని బలపరచేవారు తలపడినప్పుడు పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి. వెంకటరెడ్డి కూడా ఈ సంఘర్షణలో దెబ్బలుతిన్నారు.

మూకలు దౌర్జన్యకాండకు తలపడినప్పుడు పోలీసులు వారిని అదుపులోకి తీసుకు రావడానికి కాల్పులు జరపవలసి వచ్చింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆ స్థలానికివెళ్లి వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తున్నారు.

వరుచూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి. వెంకటరెడ్డితో స్వతంత్రుడు శ్రీ మద్దుకూరి నారాయణరావు ముఖాముఖిగా పోటీ చేస్తున్నారు.

చెట్టుకు కారు ఢీ: ముగ్గురికి గాయాలు

యల్మవరం ఇండిపెండెంటు అభ్యర్థికి కూడా గాయాలు

హైదరాబాదు, మార్చి 5 : తూర్పు గోదావరిజిల్లా రంపచోడవరం సమీపంలో ఒక చెట్టును కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయపడినారని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానం చేరింది.

చేస్తున్నారు. ఆ కారు రాత్రి రెండు గంటలకు చెట్టును ఢీకొన్నది. డ్రయివరు సహా ముగ్గురు గాయపడినారు. రంపచోడవరం ఆసుపత్రిలో చేర్చారు. రంపచోడవరం పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

కొట్లాటలో ఒకని మృతి

ముగ్గురికి గాయాలు

హైదరాబాదు, మార్చి 5 : ఖమ్మం జిల్లా బనవాపురం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీలోని యిరు వర్గాలకు జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి మరణించినాడు.

నిన్న జరిగిన కొట్లాటలో నలుగురు గాయపడినారని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన వర్తమానాన్ని అనుసరించి తెలుస్తున్నది.

వారిని ఖమ్మం ఆసుపత్రిలో చేర్చారు. గాయపడిన నలుగురిలో ఒకరు నేటి ఉదయం మరణించారు.

ఖమ్మం తాలూకా పోలీసు స్టేషనులో రెండు కేసులు నమోదు చేశారు.

తుంకూరులో ఉద్రిక్తత

బెంగుళూరు, మార్చి 5 : వోటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చక పోవడంపై తుంకూరులో ఎన్నికల అధికారికి కొందరు వోటర్లకు ఘర్షణ నెరిగింది. అందువల్ల ఉద్రిక్తత ఏర్పడింది. ఈ సమాచారం అందగానే పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ హుటా హుటిన తుంకూరు వెళ్లారు.

పోలింగు సాగుతున్నట్లు యిక్కడికి సమాచారం అందింది.

ఆరు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల తొలి ఘట్టం ప్రశాంతంగా సమాప్తం

హిమాచల్ ప్రదేశ్, బీహార్‌లలో పలుచోట్ల అననుకూల వాతావరణం

న్యూఢిల్లీ, మార్చి 5 :

దేశంలోని ఆరు రాష్ట్రాలలో ఈ ఉదయం పోలింగ్ ప్రారంభం కాగా, వీటిలో రెండు రాష్ట్రాలలోని (హిమాచల్ ప్రదేశ్, బీహార్) పెక్కు ప్రాంతాలలో వాతావరణం సవ్యంగా లేదు.

బీహార్‌లో పోలింగ్ ప్రారంభమైనప్పుడు ఆకాశం మేఘావృతమై ఉంది. పెక్కు ప్రాంతాలలో వోటర్లు ఉన్నియున్నులు, దుప్పట్లు కప్పుకుని పోలింగ్‌బూత్‌లకు వచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో నిన్న రాత్రి వర్షం పడిన దరిమిలా చలి విపరీతంగా ఉన్నందువల్ల ఈ ఉదయం పోలింగ్‌బూత్‌లు దాదాపు నిర్మానుష్యంగా ఉన్నాయి.

మిగతా నాలుగు రాష్ట్రాలలో — మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మైసూరు— ఈ ఉదయం పోలింగ్ ఒక మోస్తరుగా జరిగింది.

వారం రోజుల పాటు కొనసాగనున్న పోలింగ్ కార్యక్రమం మొదటి లోజున నేడు 576 నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. ఈ నియోజకవర్గాలలో నాలుగున్నర కోట్ల మందికి పైగా వోటర్లు ఉన్నారు.

నేడు ఆంధ్రప్రదేశ్‌లో 144 నియోజక వర్గాలలోనూ, మైసూరులో 107 నియోజకవర్గాలలోనూ, మహారాష్ట్రలో 103 నియోజకవర్గాలలోనూ, గుజరాత్‌లో 88 నియోజకవర్గాలలోనూ, బీహార్‌లో 86నియోజకవర్గాలలోనూ, హిమాచల్‌ప్రదేశ్‌లో 48 నియోజకవర్గాలలోనూ పోలింగ్ జరిగింది.

ఈ ఆరు రాష్ట్రాలలోనూ పార్టీకంగానే నేడు పోలింగ్ జరిగింది. మిగతా నియోజకవర్గాలలో ఈ వారంలో వివిధ తేదీలలో పోలింగ్ జరుగుతుంది.

నేడు వోటు హక్కును వినియోగించుకున్న లక్షలాది వోటర్లలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒకరు.

మహారాష్ట్రలోని ఉత్తర కరాడ్ నియోజక వర్గంలో ఈ ఉదయం 7—30 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే శ్రీ చవాన్, ఆయన సతీమణి తమ వోట్లు వేశారు.

పోలింగ్ జరుగుతున్న అన్ని ప్రాంతాలలోనూ పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా జరిగినట్లు రాష్ట్రాల రాజధాని నగరాల నుంచి అందిన వార్తలు తెల్పుతున్నాయి. మధ్యాహ్నం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తటస్థించలేదు.

గత అనుభవం దృష్ట్యా బీహార్‌లో ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలలో పోలీసు బందోబస్తు భారీ ఎత్తున జరిగింది. పెనుకటి ఎన్నికలలో కొన్నిచోట్ల పోలింగ్ బూతులను స్వాధీనం చేసుకోవడం, వోటర్లను బెదరించడం జరిగిన సందర్భాలు ఉన్నాయి.

రాష్ట్రపతి పాలన విధించబడేవరకు సంస్థిరమైన కాంగ్రెసు అధికారంలో ఉన్న గుజరాత్, మైసూరు రాష్ట్రాలలోనూ ఈ ఆరు రాష్ట్రాలలోనూ అధికారంలోకి రావడానికి కాంగ్రెసు పార్టీ ప్రయత్నిస్తున్నది.

జనసంఘం బీహార్, మహారాష్ట్ర, మైసూరు, గుజరాత్ రాష్ట్రాలలో భారీ ఎత్తున పోటీ చేస్తున్నది. గుజరాత్‌లో తిరిగి అధికారంలోకి రావడానికి, గత సంవత్సరం లోక్‌సభ మధ్యంతర ఎన్నికల సందర్భంగా కోల్పోయిన బలాన్ని తిరిగి పుంజుకొనడానికి సంస్థా కాంగ్రెసు తాయశక్తులా పనిచేస్తున్నది.

రాజమండ్రిలో

రాజమండ్రి పట్టణంలోగల 92 పోలింగ్ కేంద్రాలలో నేటి ఉదయం 7.30 గంటలకు పోలింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. కొన్ని కేంద్రాలలో మొదట పోలింగ్ చురుకుగా సాగింది. ఒక గంటలో వచ్చినవారంతా వోటు వేశారు. ప్రశాంతంగా వోటింగు కార్యక్రమం జరిగింది.

రిటర్నింగ్ అధికారి అయిన మునిసిపల్ కమిషనర్ శ్రీ పి. జి. శ్రీరాములు యితర అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన పనులు చేశారు. నేటి మధ్యాహ్నానికి సుమారు 40 శాతం వోటర్లు వోటు వేశారు. సాయంత్రానికి 60 నుండి 75 శాతం వరకు వోటు వేయగలరని అంచనా.

విజయవాడలో పోలింగ్ సరళి

విజయవాడ, మార్చి 5 : విజయవాడ తూర్పు నియోజకవర్గానికి నేడు జరిగిన ఎన్నికలో నేటి మధ్యాహ్నం 2 గంటల వరకు 40 శాతం వోటు పోలయినట్లు తెలుస్తున్నది. నేటి ఉదయం పోలింగ్‌లో పురుషుల కంటే స్త్రీలే ముఖ్యంగా మధ్య తరగతి మహిళలు హెచ్చుగా పాల్గొన్నారు. పోలింగ్ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగింది.

ఉదయం కృష్ణలంక, భాస్కరరావుపేట శ్రామిక వర్గానికి చెందిన వోటర్లు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనగా, మిగతా ప్రాంతాల్లో శ్రామికవర్గ వోటర్లు అంత ఎక్కువగా పోలింగ్‌లో పాల్గొన్నట్లు కనిపించలేదు.

గాంధీనగరం, సత్యనారాయణపురం, గవర్నరుపేటలలో ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా మధ్యాహ్నానికి నెమ్మదిగా పుంజుకొన్నది.

అయితే 9—00 గంటలు దాటిన తర్వాత పోలింగ్ గంటకు పందవోట్లు దామాషాను సాగింది. అంధులు, వికలాంగులు కూడా కొన్ని చోట్ల ఉదయం తమ బంధువుల సహాయంతో వచ్చి వోటు వేశారు.

నేటి మధ్యాహ్నం 3—30 గంటల వరకు పోలింగు జరిగిన తీరును బట్టి చూస్తే ఈసారి ఎన్నికలలో మధ్య తరగతి హెచ్చుగా శ్రద్ధ చూపాలా ఆసక్తిస్తున్నది. పదోవ వృద్ధులు, వికలాంగులు అయిన స్త్రీలు, పురుషులు కూడా వోట్లు వేయ

(మిగతా 5 వ పేజీలో)

పోలింగ్ ముగిసిన ప్రముఖుల నియోజకవర్గాలు

హైదరాబాద్, మార్చి 5 : ఆంధ్రప్రదేశ్‌లో నేడు పోలింగ్ ముగిసిన 144 నియోజకవర్గాలలోను రాష్ట్ర నాయకులయిన ఈ క్రింది ప్రముఖులు పోటీ చేసిన నియోజక వర్గాలుకూడ ఉన్నాయి:

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, సభాపతి శ్రీ కె. వి. వేమారెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి, మాజీమంత్రులు శ్రీ వెంగళరావు, శ్రీ కొండా లక్ష్మణబాపూజీ, శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి.

ప్రముఖ పార్టీ నాయకులు శ్రీ జి. అప్పన్న, పి. రత్నసభాపతి(స్వ) ఎ. మాధవరావు (జ.సం) సిహెచ్. రాజేశ్వరరావు (మి. క.) బదిరివిశాల్‌పిట్టీ (సం. తె. ప్ర. సోషలిస్టు నాయకుడు), శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (సం. తె. ప్ర. స. రిపబ్లికన్ పార్టీ) ప్రముఖ ఇండిపెండెంటు నాయకుడు శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య. ఈయన 1956 నుండి శాసనసభ్యులుగా ఉన్నారు.

548 మంది పోటీ చేస్తున్నారు.

సోమవారం పోలింగ్ డైరీ

న్యూఢిల్లీ, మార్చి 5 : కేవలం 86 నియోజకవర్గాలలో మాత్రమే సోమవారం పోలింగు జరుగుతుంది. ఈ వారం రోజుల పోలింగ్ కార్యక్రమంలో ఇంత తక్కువ నియోజక వర్గాలలో ఏరోజూ పోలింగ్ జరగదు.

రాజస్థాన్‌లోని 184నియోజకవర్గాలలో67 నియోజకవర్గాల్లోనూ, మణిపూర్‌లోని 60 నియోజకవర్గాలలో 19నియోజకవర్గాలలోనూ సోమవారం పోలింగ్ జరుగుతుంది.

బంగ్లాదేశ్‌కు సింహళం గుర్తింపు

కొలంబో, మార్చి 5 : బంగ్లాదేశ్‌ను సింహళం దవుత్యరీత్యా గుర్తించింది.

బంగ్లాదేశ్‌ను సర్వ స్వతంత్ర దేశంగా సింహళ ప్రభుత్వం పూర్తిగా గుర్తిస్తున్నట్లు ప్రధాని శ్రీమతి. బండారనాయకే, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్‌కు పంపిన సందేశాన్ని సింహళ విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖ నేడు విడుదల చేసింది.

శ్రీమతి బండార నాయకే తమ లేఖలో "బంగ్లాదేశ్ ప్రధాని అయిన మీకూ మీ ద్వారా బంగ్లాదేశ్ ప్రజలకు సింహళ ప్రభుత్వం, సింహళ ప్రజల శుభాకాంక్షలు పంపుతున్నాను" అని వ్రాశారు.

:o:

ప్రభుత్వ సంస్థల ద్వారా వస్త్రాల ఎగుమతులు

న్యూఢిల్లీ, మార్చి 5 : ప్రభుత్వ రంగంలోని సంస్థల ద్వారా వస్త్రాల ఎగుమతి కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్రం ఇప్పుడు గట్టిగా ఆలోచిస్తున్నది

ప్రభుత్వ రంగం పాత్రను విస్తృతం చేసి, తద్వారా 1972—73లో సాంప్రదాయేతర వస్తువుల ఎగుమతుల పెంపొందించాలని ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇదొకటి. ప్రయత్నం జరుగుతున్నది.

జంట నగరాల్లో ప్రశాంతంగా పోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : జంట నగరాలలోని పదకొండు శాసనసభా నియోజక వర్గాల్లో ఇవాళ పోలింగ్ మొత్తం మీద చాలా మందకొడిగా సాగింది. తమ ప్రతినిధులను ఎన్నుకొనడంలో ప్రజలు నిరుత్సాహంతో ఉన్నట్టుగా పోలింగ్ తీరునుబట్టి తెలుస్తోంది.

మలక్‌పేట, ముషీరాబాద్, నియోజక వర్గాల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంటకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 30 శాతం వోట్లు పోలు అయ్యాయి. చెదురు మదురుగా తప్ప, మొత్తం మీద నగరంలో పోలయిన వోట్లు 40 శాతం మించవని సాయంత్రం 4—30 గంటలకు అందిన కొన్ని వివరాలనుబట్టి తెలుస్తున్నది.

పోలింగ్ మాత్రం అత్యంత ప్రశాంతంగా జరిగింది.

కైరతాబాద్ నియోజక వర్గంలో సచివాలయం సమీపంలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రంలో 844 మంది పురుషులు, 302మంది మహిళా వోటర్లు ఉండగా మొదటి గంటలో 10 మంది పురుషులు, 6 గురు స్త్రీలు వోటు హక్కు వినియోగించుకున్నారు.

ఈ నియోజక వర్గంలోని నవజ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో గల పోలింగ్ కేంద్రం లో మధ్యాహ్నం 2—30 గంటలకు 450 మంది వోటర్లలో 229 మంది వోటు చేశారు నవజ్ నగర్ కాలనీలోని స్త్రీ, పురుషులకు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 746 మందికి 280 మంది వోటు చేశారు. మహబూబాబాద్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో మొదటి రెండు గంటలలో 17 మంది వోటు చేశారు. ఇక్కడ 1116 మంది వోటర్లలో సాయంత్రం 4—30 గంటలకు 390 మంది వోటు చేశారు.

ఆనీనగర్ నియోజక వర్గంలో లక్షికాపూల్ పోలింగ్ కేంద్రంలో మొదటి రెండు గంటలలోను 855 మంది పురుషులలో 25 మంది, 749 మంది స్త్రీలలో 10 మంది వోటు చేశారు. అదే వ్యవధిలో నాంపల్లి జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో 800 మంది పురుషుల్లో 30 మంది, 750 మంది మహిళలలో 50 మంది వోటు చేశారు. మల్లేపల్లిలో 710 మంది పురుషుల్లో 77 మంది, 650 మంది స్త్రీలలో 30 మంది వోటు చేశారు. పాత మల్లేపల్లిలో 958 మంది పురు

మిగతా 5 వ పేజీలో

ఆంధ్రపత్రిక
ముద్రాసు—విజయవాడ
"పరీధావి" నామ సంవత్సర
ఉగాది సంచిక !
మా "పరీధావి" నామ సంవత్సర ఉగాది సంచిక ఉగాది పండుగకు వెలువడుచున్నది. మీ ప్రతిని మా న్యూస్ ఏజంటు వద్ద వెంటనే రిజర్వు చేసుకొనగలరు.
వెల రూ. 3 లు
రిజిస్టరు పోస్టుద్వారా పంపుటకు అదనముగా 1—50 పంపవలెను.
వివరములకు
మేనేజరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు—1. లేక విజయవాడ—3.

రాజస్థాన్ సేట్ లాటరీస్

26 వ డ్రా

రోజువారి డ్రా ఫలితములు

డ్రా తేది: 3–3–1972

1 వ బహుమతి రు. 3,000/–

A 068834

రు 500 వంతున 4 బహుమతులు

B 012344 C 025988

D 618526 E 393549

ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు 50 వంతున కన్‌సోలేషన్ ప్రైజులు

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

జవహర్ విద్యాలయ

క్రిస్టీ సేవామందిర్ ఆధ్వర్యములో కేంద్ర విద్యా సంస్థకు అనుబంధంగా అశోక్ నగర్, మద్రాసు—83 లో నడుపబడుచున్న బాలబాలికల హయ్యర్ సెకండరీ పాఠశాల.

XI వ క్లాసు ప్రీయూనివర్సిటీతో సమానం.

ఇంగ్లీషు భాషలో బోధన

తెలుగు, తమిళం, హిందీ — పాఠ్య భాషలు

ఎయిట్ త్ అభివారికి పోస్టులు నడుపొయం. కిండర్ గార్టెను నుండి IX వ క్లాసు వరకు, ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ నెలాఖరులో జరుగును. దరఖాస్తు ఫారము, వివరముల పట్టీ—రుసుము రూ. 2—25.

పాండిచ్చేరి గవర్నమెంటు

ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు

నెం 818/C/68—69 LGY—III

సవరణ

ఏనామునందలి లెదర్‌గూడ్సు మ్యానుఫాక్చరింగ్ యూనిట్ మరియు టేనరీ మరియు లెదర్ ఫినిషింగ్‌షాపును పూర్తి ఇజారు/అమ్మకపు పద్ధతిపై లుచ్చుటకు సంబంధించి కోరబడిన వీట్లు టెండర్లు దాఖలు చేయుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేది, నేడ 15—3—1972 మధ్యాహ్నము 12—30 వరకు పొడిగించడమైనది. టెండర్లు అదే దినము సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

ఏ. జ్ఞానసంబంధం,

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, పాండిచ్చేరి—9.

మద్రాస్ స్మాల్ కాజెస్ IIIవ కోర్టు

దావా నెం. 6179 of 1971

వాదులు: నాగేశ్వరరావు ఎస్టేట్సుప్రైవేట్ లిమిటెడ్, ప్రాప్రయిటర్స్ ఆఫ్ ఆంధ్రపత్రిక పరపున డైరక్టర్: శ్రీ ఎస్. రాధాకృష్ణ, ప్రతివాది: శ్రీమతి ఆర్. లక్ష్మి. శ్రీమతి ఆర్. లక్ష్మి, 19/161. సాకర్ ఫకీర్ సాహెబ్ వీధి, కడప.

పైన తెలుపబడిన వాదులు రు. 322—12 లను వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు పై దావా దాఖలుచేసియున్నారనియు, సదరు దావా నీవు హాజరగుటకై తేది 22 మార్చి 1972 కి వాయిదా వేయబడి యున్నదనియు జాబితాలోనీ ద్వారా తెలియజేయడమైనది.

మెస్సర్స్ ఆర్. నారాయణన్ మరియు డి. ఎస్. పి. మోహన్,

వాదిరపరు అడ్వకేట్లు, మద్రాసు.

పనగానపల్లె పంచాయతి సమితి

టెండరు నోటీసు

Rc. B 3—966/70

బనగానపల్లె పంచాయతి సమితిలోని ప్రాథమిక పాఠశాలలకు బోధన పరికరములు లైబ్రరీ పుస్తకములకు సీల్డు టెండర్లు కోరడమైనది. పంచాయతి సమితి ఎడ్యుకేషను ఫండుకు రు 2/—లు చెలానా చెల్లించిగాని M.O. ద్వారా గాని షెడ్యూలు వగైరాలు తీసికొనవచ్చును. సదర టెండర్లు 10—3—72న టెండరు దారు సమక్షములో బి. డి. ఒ. గారి చేత గాని వారి అనుమతిపొందిన అధికారిచేత గాని సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును.

(2) 10—3—72వ తేది ఏ కారణము చేతనైన సెలవు అయినచో 11—3—72వ తేది టెండర్లు తెరువబడును.

(3) మండల విస్తరణాధికారి ఏ టెండర్లు నైనను నిరాకరించుటకు సర్వ అధికారములు గలిగియున్నారు. మరియు ఎక్కువ టెండరు నైనను నుంచి వస్తువులు అని తెలిసికొని అంగీకరించుటకు అధికారము గలిగియున్నారు.

బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు, బనగానపల్లె.

EDUCATIONAL

ACCOUNT TEST (Andhra Pradesh). Special and Departmental Tests. Postal Tution offered. Summaries and previous years' Questions / Answers available. Prospectus free. Apply ACCOUNT TEST INSTITUTE, Post Box No 760, Madras-8.

హోమియోపతి వైద్యము

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు మాకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,

27—1—24, ఏలూరురోడ్, గవర్నరుపేట, విజయవాడ—2.

పేలం అమ్మకము

ఇంజనీరింగ్ స్టోర్సు డిపో, మరియు మెకానికల్ స్టోర్సు డిపో, దక్షిణరైల్వే, గోల్డన్ రాక్ నందు తేది 8—3—72 మరియు 22—3—72 తేదీలలో ఉదయం 9 గంటలకున్ను, జనరల్ స్టోర్సు డిపో, పెరంబూరునందు తేది 13—3—72 మరియు 27—3—72 తేదీలలో ఉదయం 9 గంటలకున్ను. మెకానికల్ స్టోర్సు డిపో, ఆళ్లకపురం, మైసూరు సౌత్‌నందు తేది 15—3—72 మరియు 29—3—72 ఉ. 9 గంటలకును పనికిరానిదిగా తీర్మానింపబడిన రోలింగ్ స్టాకు, ఫెర్రస్, నాన్‌ఫెర్రస్ మరియు రిరోలబుల్ స్క్రాపు, చక్రముల పెట్టె, ఖాళీ పీపాలు, మరియు గోనెలు, పనికిరాని కాగితము వగైరాల వేలము అమ్మకములను చంద్రమణి అండు కంపెనీ, మద్రాస్—1 వారిచే నడుపబడును (ఫోన్: 21276).

కారు అమ్మకము

1964 మాడల్ అంబాసిడర్ కారు "ఉన్నది ఉన్నట్లే, ఉన్న పద్ధతిలో" విశాఖపట్నము నందు విక్రయింపబడును. పాటలో పాల్గొనదలచిన వారు తమ పాట మొత్తమును తెలియజేస్తూ, దానితో ఎర్నెస్టు సొమ్ము క్రింద రు 200/— లను డిమాండ్ డ్రాఫ్ట్ లేక బ్యాంకు గ్యారంటీగా జతపర్చి, సీల్డు కవర్లలో వుంచి, తిరుగు రశీదుగల రిజిస్టర్డు పోస్టులో డిప్యూటీ రీజనల్ మేనేజరు, నేషనల్ మినరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, ధాంపనీ వీధి, విశాఖపట్నం—1 వారికి తేది 15—3—1972కు మించకుండా చేరునట్లు పంపగోరడమైనది. పాట మొత్తములు తేది 16—3—72న సా. 3 గంటలకు పాటదారుల యెదుట తెరువబడును.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

టెండరు నెం. S. 289/XI/72—73

ఫెరస్ బోరింగులు మరియు టర్నింగుల అమ్మకము

పెరంబూరు, గోల్డన్‌రాక్, ఆళ్లకపురం (మైసూర్ సౌత్) అరక్కోణం, మరియు పాడనూరు నందు గల రైల్వే వర్క్‌షాపులు మరియు స్టోరు డిపోలో తేదీ 1—4—1972 మొదలు 31—3—1973 వరకు గల కాలములో ఫెరస్ బోరింగులు మరియు టర్నింగులు ఖరీదు చేయుటకు మరియు తీసికొని పోవుటకు సీలువేసిన టెండర్లను కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే, అలువారం, పి. ఒ., మద్రాసు—23 వారికి తేది 29—3—72 మ. 2 గంటలలోగా దాఖలుచేయ గోరబడుచున్నది. సదర టెండర్లు అదే దినము మధ్యాహ్నము 2—30 గంటలకు తెరువబడును.

ఇందుకు సంబంధించిన నిర్ణీత టెండరు ఫారములు సాండగోరువారు కాసీ ఒకటికి రు. 5—20 వంతున (అమ్మకపు పన్ను మరియు సర్‌చార్జీలతో సహా చేరి) లాభముగా లేక ఎం.ఒ. గా చెల్లించి పొందవలెను. ఇతర విధములుగా చెల్లించిన అంగీకరించబడదు. టెండర్లు పోస్టు ద్వారా పంపగోరువారు రు. 2/—ల మొత్తమును అదనముగా పంపవలెను.

తేదీ 28—3—1972 సా. 3 గంటల తరువాత టెండరు ఫారములు జారీచేయబడవు.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

Pub. 4/1/A/10/529

మైలవరంలో పోలింగ్ బూత్ వద్ద వరుసక్రమంలో నిలబడిన మహిళలు

రాష్ట్రంలో పోలింగ్ సరళి

(1వ పేజీ తరువాయి)

ఉత్సాహం కనబడుతున్నది.

జిల్లాలోని 8 నియోజక వర్గాలలో నేడు పోలింగ్ జరుగుతూ వుంది.

ఒంగోలులో

ఒంగోలు నియోజకవర్గంలో పోలింగ్ ఉదయాన మందకొడిగా ప్రారంభమై క్రమంగా వేగాన్ని అందుకున్నది. ఒంగోలు పట్టణంలోని అర్వలపాలెం లేబర్ ప్రాంతంలో ఉదయంనుంచి పోలింగు జోరుగా సాగింది. పురుషులకంటే స్త్రీలు అధిక సంఖ్యలో వోటు చేశారు. పి. వి. ఆర్. ఎం. ఎస్. స్కూలు పోలింగ్‌లో కూడా మందకొడిగా ప్రారంభమైంది.

మర్రిపాడులో పోలింగ్ ప్రారంభమైన ఒకగంటవరకు ఒక్క వోటు కూడా పోలు కాలేదు.

పోలీసు అధికారులు దగ్గరపుండి బందోబస్తు ఏర్పాటు అజ్మాయిషీ చేశారు.

ఒంగోలు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉదయం పోలింగ్ మందకొడిగా వుంది "ఇందిరా తరంగం" కాని "కమ్యూనిస్టుల క్యూ"లు కాని కనిపించలేదు.

90 సంవత్సరాల వయస్సుగల మాదెళ్ల సీతమ్మ ఉదయానే వచ్చి అధికారుల సహాయంతో వోటు చేశారు.

రేబరు పోలింగ్ బూత్‌వద్ద తెల్లవారు జామునుంచి మహిళా వోటర్లు కానవచ్చారు మొత్తంమీద ఉదయాన ప్రశాంతంగా 30 శాతం వోటు పోలు అయినాయి

కైకలూరులో

కైకలూరు నియోజకవర్గంలో పోలింగు ప్రారంభమైన మొదటి రెండు గంటల వరకు కైకలూరు పట్టణంలో 10 శాతం, గ్రామాలలో 5 శాతం వోట్లు పోలైనాయి. ఇప్పుడు అందిన అధికార సమాచార ప్రకారం ఒంటి గంటకు గ్రామాలలోను, కైకలూరులోను 35 శాతం వోట్లు పోలైనట్లు తెలుస్తోంది.

తెనాలిలో

తెనాలిలో పోలింగ్ ప్రశాంతంగా, చురుకుగా జరిగింది. పురుషుల కంటే స్త్రీ వోటర సంఖ్య క్యూలలో అధికంగా కనిపించింది. దాదాపు 50 శాతం వోట్లు పోలయినట్లు అంచనా.

అమలాపురం

అమలాపురం, మార్చి 5 : అమలాపురంలో ఉదయం పోలింగ్ మందకొడిగా ఉంది. 9 గంటల నుంచి చురుకుగా సాగింది మధ్యాహ్నానికి 40 శాతం దాకా వోట్లు పోలయినాయి. ముక్తేశ్వరం, తొత్తరమూడి, కె. జగన్నాథపురం, మాగం పోలింగ్ కేంద్రాల్లో మహిళలు పురుషులు కూడా పెద సంఖ్యలో కనిపించారు.

గ్రామీణ ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయి కాని, అమలాపురం పట్టణంలో కొన్ని సంఘటనలు కారణంగా ఉద్రిక్తత నెలకొని ఉన్నది. పోలీసు బందోబస్తు సక్రమంగాలేదని వోటర్లు భావిస్తున్నారు. పోలింగ్ ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో తమ ప్రత్యర్థులు వోటర్లను నిరోధిస్తున్నట్లు, కాంగ్రెసు అభ్యర్థి ఆరోపించారు. అదనపు పోలీస్ బలగం కోసం యస అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పరంగల్లు

పరంగల్లు, మార్చి 5 : పరంగల్లు నియోజక వర్గంలో నేటి మధ్యాహ్నం 12 గంటల వరకు 35 శాతం వోట్లు పోలయినాయి. ఉదయం 7—30 గం.లకు వోటింగ్ ప్రారంభమైనా చెక్కు పోలింగ్ కేంద్రాల ముందు వోటర్లు పెద్దగా క్యూలలోలేరు. నగరంలోని కార్మిక పారిశ్రామికవాడల ప్రాంతాలలో మటుకు ఉన్నారు. 92 బూతులలో 88053 మంది వోటు చేయవలసి ఉంది. (స్వ. వి)

దుగ్గిరాలలో వ్యాపారస్తుల సంఘ భవనం

తెనాలి, మార్చి 5 : తెనాలి తాలూకా దుగ్గిరాల గ్రామంలో 80 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పబ్లిక, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ సూచన భవనానికి పర్మనెంటు సభ్యులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ కంభంపాటి నారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ నిమ్మగడ్డ వెంకట్రావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కంభంపాటి వెంకటేశ్వరరావు ఋణ గానించారు.

గుడివాడ

గుడివాడ, మార్చి 5 : గుడివాడ నియోజక వర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గుడివాడలో 60 శాతం వోట్లు పోలయాయి. చేరుకుపాడలో 65 శాతం, పామర్రు, దోసపాడు జేతవోలు తదితర గ్రామాలలో 50 శాతం వోట్లు పోలయాయి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కటారి సత్యనారాయణకు మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ పుట్టగుంట. సుబ్బారావుకు మధ్య పోటీ తీవ్రంగా ఉంది రిపబ్లికన్ అభ్యర్థి శ్రీ ఎన్. లక్ష్మీ నారాయణ కూడా పోటీ చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థికి మొగ్గుగా ఉన్నట్టు తెలుస్తున్నది.

వోటర్ల సంతకాలు వేలి ముద్రలు తీసుకోవడంవల్ల పోలింగు కొంత ఆలస్యం అవుతున్నదని చెపుతున్నారు.

నర్సరావుపేట

నరసరావుపేట, మార్చి 5 : ఈ నియోజక వర్గం వోట్లు 113 వేలు. నర్సరావుపేట పట్టణం 25 వేలు. పట్టణంలో పోలయినది 16వేల చిల్లర మిగతావోట్లు 60శాతంపోల్తైనట్టు తెలుస్తోంది. ప్రధానంగా పోటీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. వెంకట కృష్ణారెడ్డి, స్వతంత్ర పార్టీ అభ్యర్థి కె. వెంకటేశ్వర్లు మధ్య ఉంటుంది.

అనంతపురం

కదిరి, మార్చి 5 : అనంతపురం, ధర్మవరం, కదిరి, పల్లమడ నియోజక వర్గాల్లో పోలింగ్ నేటి మధ్యాహ్నం 2 గంటల వరకు మందకొడిగా సాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా స్త్రీలు అధికంగా వోటు చేస్తున్నారు.

కదిరిలో కాంగ్రెస్—ఇండిపెండెంట్‌ల మధ్య పోటీ ఉన్నది. పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అనంతపురంలో పోలింగ్ చాలా మందకొడిగా ఉంది

తిరుపతిలో

తిరుపతి, మార్చి 5 : తిరుపతిలో ఉదయం పోలింగ్ మందకొడిగా సాగింది. వోటర్లను తీసుకువచ్చి, వోట్లు వేయించే ప్రయత్నాలు బయట నుంచి జరగలేదు. కాంగ్రెస్ బండాలతో ఉన్న టాంగాలకు పని లేకుండా పోయింది. కొత్తవోటింగ్ పద్ధతివల్ల ప్రతి వోటరు వోటు వేయడానికి 3 నిమిషాలు పడుతున్నది. 50 శాతంకంటె ఎక్కువ వోట్లు పోలుకాక పోవచ్చునని భావింపబడుతోంది.

మల్లేశ్వరం

బంగరు, ఫిబ్రవరి 5 : మల్లేశ్వరం నియోజకవర్గంలో ముఖాముఖి పోటీ జరుగుతున్న పోలింగ్ ప్రశాంతంగా సాగుతున్నది. పెడన, నందమూరు, అర్తమూరు మొదలయిన పెక్కు గ్రామాలలో మహిళలు బారులుతీరి క్యూలో నిలుచుండి వోట్లు వేస్తున్నారు.

వోటింగు ప్రారంభమైన మొదటి రెండు గంటలలో 10 నుండి 30 శాతం వోట్లు పోలయినాయి. నందమూరులో ఇద్దరు అంధ మహిళలు వోట్లు వేశారు కాంగ్రెసు అభ్యర్థికి విజయావకాశాలు ఉన్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు

కైకలూరు

కైకలూరు నియోజకవర్గంలో మధ్యాహ్నం 12గంటలకు 50 శాతం వోట్లు పోలు అయినాయి. కాంగ్రెసుఅభ్యర్థి శ్రీమతి కమ్మిలి మంగతాయారమ్మతో పాటు మరి ముగ్గురు ఇండిపెండెంటులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసుకు ఈ స్థానం గట్టిగా అభిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఆటపాక గ్రామంలో ఇద్దరు అంధ వోటర్లు వోటు చేశారు. (స్వ. వి)

కాకినాడ

కాకినాడ, మార్చి 5 : కాకినాడ నియోజకవర్గంలో 40 శాతం వోటర్లు మధ్యాహ్నం 12—30 గంటలకు వోటు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మొహియుద్దీన్‌కు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సి. వి. కె. రావుకు మధ్య గట్టి పోటీ ఉంది. ఏకాంతి అవాంఛనీయ సంఘటన జరుగలేదు. (స్వ. వి)

కడప జిల్లా

కడపజిల్లా కడప పులివెందుల, కమలాపురం, రాజంపేట, లక్కిరెడ్డిపల్లి, నియోజక వర్గాలలో నేడు పోలింగ్ జరిగింది.

కడపలో పోలింగు మందకొడిగా ప్రారంభమైంది. మొదటి గంటలో 20 శాతం వోటు వోట్లు వేశారు.

ఉదయం 9 గంటల తరువాత పోలింగు చురుకుగా ప్రారంభమైంది. ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో బారులుతీరి నిలబడినారు. గ్రామీణ ప్రాంతాలలో బందోబస్తు లేదని ఆరోపణలు వచ్చినవి. (స్వ. వి.)

నందిగామ–మైలవరంలలో మహిళల ఓట్ల పండుగ

వృద్ధులు, వికలాంగులు సహా బూత్‌ల వద్ద విశేష సంఖ్యలో వోటు చేయడానికి హాజరు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

నందిగామ, మార్చి 5 : నందిగామ, మైలవరం నియోజక వర్గాలలో ఈ ఉదయం పోలింగు ప్రశాంతంగా జరిగిపోయింది. నందిగామ నియోజక వర్గంలో 12—30 గంటలకు 35 శాతం వోట్లు పోలయితే, మైలవరం నియోజక వర్గంలో వోటు ఉదయం 10గంటలకు 20 శాతం వోట్లు పోలయాయి.

గత ఎన్నికలలో గ్రామాలలో 80 శాతం వోట్లు పోలయేవి. కాని ఈ ఎన్నికలలో 65 లేక 70 శాతం వోట్లు పోలవుతాయని అంచనావేస్తున్నారు. గత ఎన్నికలలో పోలింగు ప్రారంభ కాలముం వోటరు ముఖ్యంగా కమ్యూనిస్టు వోటర బారులు తీర్చి వేచి వుండేవారు. కాని ఈ ఎన్నికలలో అటువంటి దృశ్యాలు కనిపించలేద. 7 గంటలదాకా ఇంకా మంచు కడిపోకుండా వుండటం కారణమేమో ఈ వరకు పోలింగు ఉదయం 8 గంటలకుకాక 7—30గంటలకు ప్రారంభం చేశారు. మధ్య విశ్రాంతి లేకుండా సాయంత్రం 5—30 గంటలవరకు 10 గంటలు పోలింగు జరుగుతుంది.

పురుషుల బూత్‌లలో పోలింగు కొంచెం చురుకుగానే జరిగినా స్త్రీల బూత్‌లలో మందగొడిగా వుంది. ప్రతి వోటరు వేలు ముద్ర వేయటమో లేక ఇంటి పేరుతో సహా పూర్తి పేర సంతకం చేయటమో జరగాలి. అందువల్ల ప్రిసైడింగు ఆఫీసరు వోటరుకు బ్యాలెట్ పేపరు యిచ్చి పంపేందుకు 30 సెకండ్లు పట్టు తుందని అంచనా వేయబడింది

మైలవరంలో ఒక బూత్‌లో ఉదయం 8—5 గంటలకు పురుషులు 50 మంది వోటు చేశారు కాని స్త్రీలు పదుగురు మాత్రమే వోటు చేశారు. అదే నియోజక వర్గంలో వెదుపూరు గ్రామంలో 9—30 గంటలకు అనగా రెండు గంటలకు ఒకబూత్‌లో 115 వోటు పోలయాయి. అంటే నిమిషానికి ఒక వోటు చొప్పున పోలయాయి. అక్కడ ఇతరుల సహాయంతో తన పోలింగ్ స్టేషన్లకు రాలేని గ్రుడ్డివారు, వికలాంగులు, అతి వృద్ధులు 17 మంది ఇతరుల సహాయంతో వచ్చి పోలు చేశారు. ఈ గ్రామంలో అంతా పండుగ ఉత్సాహంగా ఉంది. స్త్రీలు చక్కగా అలంకరించుకొని పోలింగుకు వచ్చారు.

కొండపల్లలో మొత్తం 4810 వోట్లలో ఉదయం 10 గంటలకే 983 వోట్లు పోలయాయి. రెండు పురుషుల బూత్‌లలో మొత్తం 515 మంది వోటు చేశారు. రెండు స్త్రీల బూత్‌లలో 300 మంది కన్నా వోటు చేయలేదు స్త్రీలు, పురుషుల కనిపించు బూతులలో 781 వోట్లకు గాను 166 మంది వోటు చేశారు పురుషులు అధిక సంఖ్యలో వోటు చేశారు. స్త్రీలుకూడా సమాన సంఖ్యలోనే బూత్‌లకు వచ్చారు కాని పోలింగు త్వరగా జరగలేదు.

నందిగాము ప్రాథమిక పాఠశాల పోలింగు స్టేషనులో 95 సంవత్సరాల పల్లెలపాటి వెంకమ్మ యిద్దరిస్త్రీల సహాయంతో వచ్చి వోటు వేసింది. హైస్కూలు పోలింగ్ స్టేషనులో 80 సంవత్సరాల ముస్లిం వృద్ధుడు శ్రీ అబ్దుల్‌రజాక్ యితర పురుషుల సహాయంతో వచ్చి వోటు చేశారు.

10 గంటల నుండి పోలింగ్ మమ్మరంగా సాగింది. ఎక్కడ చూచినా పురుషులు స్త్రీలు సమాన సంఖ్యలో బారులు తీర్చి వేచి వున్నారు.

వుదూడ–సైకిల్

మైలవరం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చనుమోలు వెంకట్రావు—అవుదూడ గుర్తు. (తిరుగుబాటు కాంగ్రెసు) ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ దగ్గుమిల్లి మధుసూధనరావు, సిపిఎం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. వోటయ్య, మరో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ పి. వెంకటేశ్వరరావు. పోటీ కాంగ్రెసు, తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థుల మధ్యనే. సిపిఎం కమ్యూనిస్టు ప్రభావం ఏమంత కనిపించలేదు. శ్రీ విశ్వేశ్వరరావు నాయుకత్వాన సిపిఎం కమ్యూనిస్టులు ఎక్కువగా ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ దగ్గుమిల్లిమధుసూధనరావుకు ప్రచారం చేస్తున్నారని చెపుతూరు గ్రామంలో అవుదూడ బడ్జి ధరించిన కాంగ్రెసు కార్యకర్త ఒకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. పోలింగ్ స్టేషన్ వద్ద వోటు చేయటానికి వచ్చేవారి ఇరుపార్టీలవారు ప్రభోధించటంలో కాంగ్రెసు పేరు ఎక్కడా ప్రస్తావించ బడటం లేదు. ఇందిరమ్మను చూచి అవు—దూడకు యిమ్మని కాంగ్రెసువారంటే, సైకిల్ గుర్తుంచుకోండి అని శ్రీ దగ్గుమిల్లి అనుయాయులు అంటున్నారు.

వుదూడ–రైతు నాగలి

నందిగాము నియోజక వర్గంలో కాంగ్రెసు పేరుతో పాటు ఇందిరమ్మపేరు కూడా ప్రస్తావించబడలేదు. అవుదూడకే మీ వోటు అని కాంగ్రెసువారు అంటే, రైతు నాగలిగుర్తుంచుకోండి అని(తిరుగుబాటు కాంగ్రెసు) ఇండిపెండెంటు అభ్యర్థి అనుయాయులు అంటున్నారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వసంత నాగేశ్వరరావు. వీరికి సందిగామ, కంచిక చర్ల పంచాయితీ సమితి అధ్యక్షులు పని చేస్తున్నారు. ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వి. సీతారామయ్య, సిపిఎం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొమరగిరి కృష్ణమోహన్. నందిగాము పట్టణంలో జనసంఘ్ ప్రభావం బాగానే కనిపించింది.

మొత్తం మీద నందిగాము, మైలవరం నియోజకవర్గాలలో కాంగ్రెసుకు,(తిరుగుబాటు కాంగ్రెసు) ఇండిపెండెంటు అభ్యర్థులకే తీవ్రమైన పోటీ. ఎవరు నెగ్గేది చెప్పలేనని చాలా మంది అంటున్నారు. లెక్కపెట్టటం అయిన తరువాతనే ఫలితం తెలిసేది అంటున్నారు

కడపలో

కడప జిల్లాలోని అలూరు నియోజకవర్గాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది మంత్రి శ్రీ బసిరెడ్డి పోటీచేస్తున్న పులివెందుల సీటులో కూడా నేడు పోలింగ్ పూర్తి అయింది.

కడప పట్టణంలో మొదటి గంటలో 20 శాతం వోట్లు మాత్రమే పోలు అయినాయి ఉదయం 9 గం.ల తర్వాత పోలింగ్ జోరుగా సాగింది. బూత్‌ల ముందు విలబడిన వోటర్ల సంఖ్య పెరిగింది. ముస్లిం ప్రాంతాలలో పుర్దాలో వున్న మహిళల సంఖ్య హెచ్చుగా వుంది.

కడప పరిసర గ్రామాలలో ఎడ్లబండ్లలో స్త్రీలు, పురుషులు పోలింగ్ బూత్‌లకు రావడం కనిపించింది. పురుషుల కంటే మహిళలు మంచి దుస్తులు ధరించి హెచ్చు సంఖ్యలో వస్తున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ గిరి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ద్వివేది విశేషరూపంలో గ్రామాలలో పర్యటించి అజ్మాయిషీ చేశారు

మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా సాగిపోయింది.

కర్నూలులో

కర్నూలు జిల్లాలోని అలూరు నియోజక వర్గాలలో పోలింగ్ జరిగింది.

కర్నూలు పట్టణంలో ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 12 గం.ల నుంచి జోరుగా సాగింది.

నంద్యాల నుంచి వచ్చిన సమాచారాన్నిబట్టి కాంగ్రెస్‌వాదులు వోట్లు అడగడానికి రావలదని వ్రాసిన అట్టలను కొన్ని గ్రామాలలో కట్టినట్లు తెలుస్తున్నది.

ఆళ్ళగడ్డలో కాంగ్రెసేతర అభ్యర్థి విజయసూచనలు కనిపిస్తున్నవి. ఆళ్ళగడ్డలో పోలింగ్ జోరుగా సాగింది.

ఎమ్మిగనూరు నుంచి పూర్తి సమాచారం అందలేదు.

95 సంవత్సరాల వయస్సుగల పీరమ్మ అనే ఆమె పోలింగ్‌బూత్‌లో తన వోటు ఇందిరమ్మకు అని బహిరంగంగా చెప్పింది.

కర్నూలు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా సాగిపోయింది.

వోటు నిరాకృతికి చిత్రమైన కారణం

అహ్మదాబాద్, మార్చి 5 : ఎవరికి వోటు చేస్తారని అడగడం దుష్టకునం అని చెప్పి, అందుకు నిరసనగా ఒక వోటరు తన వోటు చెయ్యడానికి నిరాకరించిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

ఒక పోలింగ్ బూత్ వెలుపల కొందరు వ్యక్తులు ఇ ప్రశ్న వేయగా ఆ వోటరుకు కోపం వచ్చింది.

నా తోటంతా పాడుచేశారు. నేను ఎవ్వరికీ వోటు చెయ్యను. అని కేకలు వేయుతూ అక్కడ నుంచి వెళ్లిపోయాడు.

తుంకూరులో కొట్లాట ఐదుగురికి గాయాలు

బనసంఘ్ కాంగ్రెసు మద్దతుదారుల తగాదా

బెంగుళూరు, మార్చి 5 : తుంకూరులో పోలింగ్ జరుగుతున్న సమయంలో జనసంఘం మద్దతుదారులు, కాంగ్రెసు మద్దతుదారులు తీవ్రంగా ఘర్షణ పడినారు. రాళ్లరువ్వుకో వడంవల్ల కనీసం అయిదుగురికి గాయాలయినాయి. గాయపడిన వారిని పోలీసు కాన్స్టేబులు కూడా ఉన్నారు. 12 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

—:o:—

ద్రాక్షపండ్ల రవాణా

దక్షిణ మధ్యరైల్వే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5 : ద్రాక్షపండ్ల రవాణా ద్వారా దక్షిణ మధ్యరైల్వే 1970వ సంవత్సరంలో రు 4,37,802లు ఆర్జించగా 1971లో రు 1087031లు సంపాదించారని దక్షిణ మధ్యరైల్వే ఒక పత్రికా ప్రకటనలో తెలియు జేసింది.

ఈ పండ్ల రవాణా అధికమైన కారణంగా దక్షిణ మధ్యరైల్వే అన్ని ప్రాంతాలకు వెళ్లే రైళ్లకు అదనపు పార్సెలు వాన్‌లను ఏర్పాటు చేసింది. ఈ సంవత్సరం యింత వరకుసుమారు 280000 (రాక్ష బుట్టలను రవాణాచేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 190000 బుట్టలను తరలించింది.

ద్రాక్షపండ్ల రవాణా నిమిత్తం దక్షిణమధ్య రైల్వే ఢిల్లీ వెళ్లే దక్షిణ ఎక్స్‌ప్రెసు వారానికి మూడు రోజులు జనతా ఎక్స్‌ప్రెసుకు వారానికి రెండు రోజులు అదనపు పార్సెలు వాన్‌లు తగిలించబడతారనని తెలియు జేసింది. దక్షిణ ఎక్స్‌ప్రెస్‌కు సౌదు నుంగిళ గురువారాలలోను జనతా ఎక్స్‌ప్రెసుకు బుధ శనివారాలలోను తగిలించబడతాయి.

అభివృద్ధి నిరోధక పార్టీలను త్రోసిపుచ్చి కాంగ్రెస్‌ను గెలిపించాలి

ఇండోర్ సభలో ప్రధానమంత్రి విజ్ఞప్తి

ఇండోర్, మార్చి 5 : కడపిన పార్లమెంటు మధ్యంతర ఎన్నికలలో ప్రదర్శించిన రాజకీయ విజ్ఞతనే ఇప్పుడు కూడా వినియోగించి వచ్చే ఎన్నికలలో, మత, ప్రాంతీయ తత్వాలు, దవుర్జన్య దోరణి ప్రచారం చేసే జనసంఘం, స్వతంత్ర వంటి అభ్యుదయ నిరోధక పార్టీలన్నిటిని నిరాకరించవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ ఎన్నికల సభలో మాట్లాడుతూ, సంకుచిత తత్వాల, అభివృద్ధి నిరోధక కార్యక్రమాలు, విధానాలు దేశ ప్రగతికి ఆటంకాలు కాగలవని పేర్కొన్నారు. అవిజాతీయ ప్రయోజనాలకు కృషి చేయుజాలవని ఆమె పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికీ తన మతాన్ని అనుసరించే హక్కు ఉన్నది కాని రాజకీయాలలో మతానికి తావు లేదని ప్రధానమంత్రి తెలియజేశారు.

రాష్ట్రాలలో సుస్థిర, పటిష్ట ప్రభుత్వాలను నెలకొల్పటం ద్వారాను, పేదరికం నిర్మూలనకు, కులతత్వంతో కూడిన సమాజ వ్యవస్థలో పరివర్తన తీసుకుని వచ్చి అధునిక సమాజాన్ని స్థాపించుటకు కార్యక్రమాలు శీఘ్రంగా అమలు చేయుటానికిగాను కాంగ్రెసుకు తోడ్పడటం ద్వారాను తమకు ఇతోధికంగా బలం సమకూర్చవలసినదిగా ప్రజలకు ప్రధానమంత్రి విజ్

కాళహస్తిలో బ్రహ్మానందరెడ్డి సభలో గలభా

వేదికపైకి జనం ఇసుక, బురద విసిరిన ఫలితంగా కొంతమందికి గాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : మాజీముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మొన్న రాత్రి కాళహస్తిలో కొత్తకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. గంగయ్యబ్బరామిరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి ఏర్పాటయిన జహీరంగ సభలో ప్రసంగిస్తుండగా కొంతమంది వేదికపైకి ఇసుకను, బురదను విసిరినట్లు విన్నరాత్రి ఇక్కడకు తెలియ వచ్చింది.

ఈ సభలో సీనియరుడు శ్రీ జన్నయ్య కూడా మాట్లాడతారని మొదట ప్రకటించారు. కాని ఆయన వక్తలాదికి రాలేదట.

శ్రీ బ్రహ్మానందరెడ్డి సభలో జరిగిన గందరగోళంతో తన ప్రసంగాన్ని కొనసాగించడానికి వీలుకుదరలేదు. ఆ తర్వాత వచ్చిన శ్రీ జన్నయ్యను కూడా మాట్లాడనివ్వలేదు. తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. బలరామిరెడ్డి వర్గీయులు ఈవిధి చేసి వుంటారని ఇక్కడకు వార్తలు అందాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న రాత్రి మద్రాసు మీదుగా హైదరాబాదు చేరుకున్నారు.

ఆయన ఆంధ్రప్రతిక ప్రతినిధితో మాట్లాడుతూ కాళహస్తిలో తాను పాల్గొనబోయిన సభకు 15 నుంచి 20 వేల మందివరకు జనంవచ్చారని, తాము వాళ్లనుద్దేశించి నిముషాలుమాట్లాడగానే వేదిక చుట్టూ చేరినవారు గలభా ప్రారంభించారని చెప్పారు. మీకు చిన్నదెబ్బ తగిలినట్లు వార్త వచ్చింది అని చెప్పగా అదృష్టవశాత్తు తాను చిలబడివున్నందువల్ల తమ కేమీదెబ్బతగలలేదని తన ప్రక్కన కూర్చుని వున్న నల్లరికి పూలకాలు విసిరిన ఇసుక, బురదవల్ల దెబ్బలు తగిలాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

వ్యక్తిత్రంగా పోటీచేస్తున్న అభ్యర్థి చేసిన కుతంత్రంవల్లనే ఈ పని జరిగిందని ఆయన అభిప్రాయ పడ్డారు.

బందరులో నిషేధాజ్ఞలు

బందరు, మార్చి 5: బందర్ డివ్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. వుల్లా రెడ్డి పోలీసు చట్టంలోని 30వ సెక్షన్‌పై ఆంక్షలు విస్తూ నిన్న ఉత్తర్వు చేశారు. ఇవి 8-3-72 వరకు అమలులో ఉంటుంది. పోలీసు అనుమతి లేనిదే చట్టబద్ధంగా పూరేగింపులు, సమావేశాలు జరుపకూడదు అభ్యర్థుల ప్రచార సూరంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్నది. (స్వ.వి.)

సుచేతా కృపలానికి గుండెపోటు

అహ్మదాబాద్, మార్చి 5 : సంస్థా కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి సుచేతా కృపలానికి నిన్న ఉదయం గుండెపోటు వచ్చింది. ఆమె పరిస్థితి మెరుగుపడుతోందని, అంటోంది చెందవలసిన పనిలేదని, అహ్మదాబాద్‌లో ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని పి. టి. ఐ. (సంస్థ) కార్యాలయం తెలియజేసింది.

హైకో. ఆర్. శాయోజీరావుకు నతీయోగం

విజయవాడ, మార్చి 5: ప్రముఖవ్యవసాయ పార్టీ నాయకులు, రిటైరయిన హైకోర్టు జడ్జీగు ఇంజనీరు శ్రీ హైకో. ఆర్. శాయోజీరావు భార్య మొన్న ఉదయం యిక్కడ తమ నివాసస్థానం 'వ్యాప్రోగం వద్ద హఠాత్తుగా మరణించారు. వారికి యిద్దరు కుమార్తెలు. యిద్దరు కుమార్తెలు, భర్త వున్నారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్ లవివాదంలో మధ్యవర్తిత్వం

కైరో ప్రతిపాదన

కెయిరో, మార్చి 5 : పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లమధ్య వివాదాలు శాంతి చెప్పి శాంతిని సాధించడం కోసం అరెంటింటి మధ్య మధ్యవర్తిత్వం నెరపాలని తజిమ్ కెయిరోలో జరుగుతున్న ఇస్లామిక్ రాజ్యాల విదేశాంగ మంత్రుల మహాసభలో ప్రతిపాదించినట్లు, పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

మహాసభ ఈ ప్రతిపాదనను అంగీకరించినదని, అయితే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య వివాదం పరిష్కారాన్ని పొందించడం కోసం భారత ఉపఖండానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలన్న నిర్ణయంపై ఇండోనీషియా, మలేసియాలు తమ అభిప్రాయ ప్రకటనను వాయిదా వేశాయని కూడా ఆ విలేకరి తెలియజేస్తున్నారు. ఈ సమస్య గురించి మహాసభ ప్రధాన కార్యదర్శి టుంకు అబ్దుల్ రెహమాన్ భారత్‌తో కూడా చర్చించాలన్న ఇండోనీషియా ప్రతిపాదనను ఈజిప్టు ముఖ్య ప్రతినిధి హసన్ తహోమీ వ్యతిరేకించినట్లు తెలిసింది.

పాకిస్తాన్ ప్రతిష్టను, మహాసభ ప్రతిష్టను ఈ విధంగా పరిరక్షించగలమని శ్రీ తహోమీ అన్నారని కూడా తెలియవచ్చింది. శ్రీ తహోమీ ఈజిప్టు అధ్యక్షుడు సాదత్‌కు సంబంధీకుడు.

బ్యాలట్ ద్వారా అధికారం పలువిధ పార్టీలమధ్య పోటీ

న్యూఢిల్లీ, మార్చి 5 : దేశంలోని 21 రాష్ట్రాలలోను, 16 రాష్ట్రాలలో అధికారం హస్తగతం గావించుకొనుటకు బ్యాలట్ పత్రాల ద్వారా వారం రోజులు ఆరుగనున్న పోరాటం నేడు అధికారం మొదలు కాలేస్తున్నది. కొత్తకాంగ్రెసుకు, రెండు జరిగే పోరింగు ప్రక్రియ రాపాడుకొనే సమస్యతో ముడిపడి ఉన్నది. గుజరాత్ లోను, మైసూరులోను సంస్థా కాంగ్రెసు నుంచి అధికారాన్ని చేజిక్కించుకోనుటకు కొత్తకాంగ్రెసు ప్రయత్నించటమే ఇలా అనటానికి కారణం.

మరో మూడు రాష్ట్రాలలో— మహారాష్ట్ర, ఆంధ్ర, హిమాచలప్రదేశ్— కాంగ్రెస్ అధికారమే మెజారిటీలో, తన అధికారాన్ని నిల్పుకొనుటకు ప్రయత్నిస్తున్నది.

బీహారులో, ఇటీవల అధికారం నుంచి వైదొలగిన సంయుక్త ప్రభుత్వంలో కొత్త కాంగ్రెసు, అత్యధిక ప్రాబల్యం గలిగిన పార్టీగా ఉండేది. ఈసారి, సి. పి. ఐ. తో ఎన్నికల పొత్తు ఏర్పాటు చేసుకుని, కాంగ్రెసు రంగంలో ప్రవేశించింది.

ఇది అట్లా ఉంచి, ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, తొలి రోజు జరిగే పోలింగులో పోటీలో ఉన్నారు. వారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, హిమాచలప్రదేశ్‌కు చెందిన డాక్టర్ వై. ఎస్. పరమార్. నేడు ఆదివారంనాడు (మొదటిపోలింగు రోజు) పోటీలో పలువురు క్యాబినెట్ మంత్రులూ, కొందరు పార్టీ అగ్రనాయకులూ కూడా ఉన్నారు.

ప్రతిపక్షాలకుకూడా ముఖ్యంగా జనసంఘం, సంస్థా కాంగ్రెసులకు, తొలి రోజున జరిగే పోలింగ్ ప్రధానంగా పరిగణించబడుతున్నది. బీహార్, మహారాష్ట్ర, మైసూరు, గుజరాత్‌లలో జనసంఘం భారీ ఎత్తున పోటీ చేస్తున్నది.

మైసూరు, గుజరాత్‌లలో ప్రజలు ఛస్పీ తీర్పు, సంస్థా కాంగ్రెసుకు అతి కీలక ప్రాధాన్యం కలిగి ఉంటుంది. గుజరాత్‌లో అధికారాన్ని నిల్పుకొనుటకు అపార్టీగట్టిగా ప్రయత్నిస్తున్నది. గత సంవత్సరం లోక్ సభ ఎన్నికల్లో తన అధిక్యతను కోల్పోయి ఒక్క సీటు కూడా గెల్చుకోలేక, తనకు బదులు అధిక్యత కొత్తకాంగ్రెసుకు చేజిక్కిన మైసూరులో, సంస్థా కాంగ్రెసు, పోయిన తన అధిక్యతను తిరిగి పొందటానికి ప్రయత్నిస్తున్నది.

నేడు పోలింగు జరిగే ఆరు రాష్ట్రాలలో —ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, హిమాచలప్రదేశ్— పలువురు ప్రతిష్ట నాయకులు కూడా పోటీలో ఉన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, సి. పి. ఐ. నాయకుడు, శ్రీ రాజేశ్వరరావు, గుజరాత్‌కు సంబంధించి ముగ్గురు మాజీ మంత్రులు, శ్రీ బాబాభాయ్ పటేల్, శ్రీ శాంతీలాల్ షా, శ్రీ పురుషోత్తమ పటేల్, మైసూరులో సి. పి. ఐ. అగ్రనాయకులు శ్రీ వి. కాకిలయా, శ్రీ ఎం. డి. కృష్ణన్ ఉన్నారు.

ఆదివారంనాటి పోటీలో బాగా చెప్పుకోదగినది. ముఖ్యమంత్రి పదవికి పోటీ పడాలని ఆశించే శ్రీ హెచ్. సిద్ధవీరప్ప, సంస్థా కాంగ్రెసు ప్రముఖ నాయకుడు శ్రీ నంజీ వీరప్ప మధ్య జరుగనున్నది.

తొలి రోజు పోలింగు 576 నియోజక వర్గాలకు సంబంధించి జరుగుతున్నది. అనగా, మొత్తము భారం రోజుల పోలింగులో మొత్తము నియోజకవర్గాలు అయిదవ వంతు వాటికి నేడు పోలింగు జరుగుతుంది.

నేడు దాదాపు 4 కోట్ల 50 లక్షల మంది వోటర్లు వోటు చేయవలసి ఉన్నది.

రెండవ రోజు సోమవారంనాడు, 86 నియోజక వర్గాలలో మాత్రమే— రాజస్థాన్‌లో 67, కొత్త రాష్ట్రం మణిపూర్ 19, నియోజకవర్గాలు— పోలింగు జరుగుతుంది. మణిపూర్‌లో పోలింగు అసంపూర్తిగా జరుగుతుంది. పిచ్చి గురువారమునాడు పోలింగు అర్ధంతరంగా ఆపుతుంది.

ప్రతిపక్షాలు కొత్త కాంగ్రెసు బలాన్ని తగ్గించుటకు ఎంత ప్రయత్నం చేసినా, కొత్తకాంగ్రెసు పార్టీ రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, అస్సాం, హిమాచలప్రదేశ్‌లలో మంత్రి దళ అధికారంలోనికి రావటం భాయం అని తేలుస్తున్నది.

పంజాబు, హర్యానాలలో కాంగ్రెసు పరిగణించదగిన ప్రతిఘటనను ఎదుర్కొంటున్నది. పంజాబులో అకాలీలు, హర్యానాలో విశాల హర్యానా పార్టీ, జనసంఘ్, ఆర్యసమాజ్ పార్టీ ప్రతిపక్షాలుగా వున్నవి. అయినా కాంగ్రెసుకు మెజారిటీ ఎక్కువగానటంలో సందేహం అవసరం లేదు.

రాజస్థాన్, బీహార్, పశ్చిమబంగాల్, మధ్యప్రదేశ్ కాంగ్రెసు పార్టీకి ఆత్యంత క్లిష్ట మైన రాష్ట్రాలుగా భావించబడుతున్నవి. అయినా, మధ్యప్రదేశ్‌లో అప్పుడు పోలింగు పగటా రాష్ట్రాలలో కాంగ్రెసు మెజారిటీ సాధించవచ్చును. ఒక మధ్యప్రదేశ్‌రోజు మాత్రం ప్రభుత్వమును స్థాపించాలని జనసంఘ్ అశలు పెట్టిపెట్టుకున్నది.

మూడు సమాన రాష్ట్రాలు, మేఘాలయ, మణిపూర్, త్రిపుర, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు గోవా, దీవులలో పరిస్థితి ఎలావిధంగా వున్నది ఎదురుచూడాలి. అక్కడ కారణంలోవున్న అఖిలపక్షి గిరిజన నాయకులు మహాభళ స్థానాలకు కాంగ్రెసు స్థానాలకు ప్రత్యేక ప్రస్తుతం వున్న రీతిలోనే ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం 38 స్థానాల లోను 34 స్థానాలు అఖిలపక్ష గిరిజన నాయకుల మహాభళుకు చెందివున్నవి. త్రిపురలోను ఢిల్లీలోను ఇంత ప్రతిఘటన ఎదురయినా విజయం హిందగలమని కాంగ్రెసు ఆశిస్తున్నది. గోవాలో, ఫలితం ఏవిధంగా ఉంటుందో కాంగ్రెసు చెప్పలేకున్నది.

—ంం—

హైదరాబాద్, మార్చి 5: రాజమహేంద్రవరం మహేశ్—జా—బహదూర్‌ను 130000 రూపాయల మేరకు హైమం చేయాలని ప్రయత్నం జరిగిన కేసుపై సి. బి. డి. శాఖ వారు గట్టిగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ సందర్భంలో వంజపాలోని పట్టి వ్యాపారి జగదీశ్ పరిషద్‌ను అరెస్టు చేశారు. ఆయనమీదనుకిడి హోటల్ వ్యాపారం కూడ వున్నదట.

కాపవరం వద్ద రైల్వే లెవిల్ క్రాసింగ్

కాపలా వ్యక్తి, [illegible] కారణం అడ్డంకుల

హైదరాబాద్, మార్చి 5 : మద్రాసు హౌరా మార్గంలో కాపవరం గ్రామానికి పోయే రహదారిపైన రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద కాపలా దారునికి ఏటా ఆయ్యే నిర్వహణ ఖర్చు భరించడానికి రైల్వే అధికారులు ఇష్టపడకపోవుట, ఇక్కడ కాపలా వ్యక్తిని నియమించే సమస్యపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, రైల్వే అధికారులకు మధ్య ఆగాదం ఏర్పడినట్టు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

కాపలాలేని తులీ క్రాసింగ్‌లవద్ద కాపలా వ్యక్తిని నియమించే విషయంలో ప్రారంభంలో ఆయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, తర్వాత ఏటా ఆయ్యే ఖర్చు రైల్వే అధికారులు భరించాలన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరిన పద్ధతి అని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు. లోగడ ఈ పద్ధతి అనుసరించడం జరిగిందన్నారు.

కాని ఇప్పుడు రైల్వే అధికారులు దీనికి ఒప్పుకోనని కారణంగా కాపవరం గ్రామం రహదారి లెవల్ క్రాసింగ్‌వద్ద కాపలాలేక రోడ్డుపై రాక పోకలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.05 మ. 12.30 సా. 7.05

ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

మంగళవారం మార్చి 7

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

విశాఖపట్నం: 322.6 మీటర్లు
కడప: 333.3 మీటర్లు
సి:—5.30 నుండి రా: 10.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 గానసుధ 6.55 పాడిపంట 7.15 వేణువు 7.45 భజనగీత 8.20 విజయవాడ వరి

మ:—11.45 పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 వనితావాణి

సా:—5.30 వేణువు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమల 7.00 ఆనగ ఆనగ 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.45 లలిత సంగీతం 8.00 చిత్రగీతావళి. 8.15 చిత్రసీమ 8.30 వేణువు 8.45 నాటిక 9.15 విజయవాడ వరి 10.30 జన గణమన

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.40 తుంబుర అల్లాతేలేనా 7.05 రేడియో కళాశాల 7.35 లలితసంగీతం 8.00 హిందూస్థానీ సంగీతం 8.20 ఫిల్మ్‌గానే 9.00 ఎస్. పి. బి. భజన్

మ:—2.00 అజ్జా 2.20 ఫిల్మ్‌గానే 2.30 స్త్రీలకు

సా:—5.30 హిందూస్థానీసంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మ్ గానే 7.05 కర్ణాటక సంగీతం 7.050 క్రీడారంగ సమీక్ష 8.05 కావ్యసుధ 8.25 హిందుస్థానీ సంగీతం 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

విశాఖపట్నం :322.6 మీటర్లు

ఉ:—6.00 నుండి 9.00 వరకు

మ:—11.45 నుండి 2.30 వరకు

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 దేశభక్తిగీతాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీతశకలం 8.20 వనితావాణి

మ:—11.45 పాటశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 వనితావాణి

సా:—5.30 వనితావాణి 5.55 విశేష ప్రకటనలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కళ్యాణి 6.55 కబుర్లు 7.15 వంటచిట్కాలు 7.45 యువభారతి 9.15 శ్రీరంగంగోపాల రత్నం 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 తమిళమనం 7.30 వాద్యగోష్ఠి 7.45 మెల్లిపై 8.00 గాత్రం 9.04 చిత్రగానం

మ:—12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 వీణ 12.40 ఎస్. భవాని 1.04 స్త్రీలకు 1.30 చిత్రగానం 2.10 వీణ 2.30 గాత్రం

సా:—5.00 ప్రకటనలు 5.04 శేషన్ మహోదేవి 6.30 వాద్యసంగీతం 6.45 నేటి సమస్యలపై 6.55 చిత్రగానం 7.25 నాడోడి కథ 8.04 కొత్తగేయాలు 8.15 కథానిక 8.30 జనపదగేయాలు 9.15 టి. ఎస్. పరిదినూనందం 10.30 హిందూస్థానీసంగీతం 11.04 జనగణమన.



లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ సంపూర్ణ రామాయణము
16-3-72 నుండి చూడండి! లక్ష్మి థియేటర్

రీటా
కేశసంవర్ధకం
ప్రతి చోట దొరుకును

మీ పళువులకు అధిక రక్షణనివ్వండి:
అమూల్యమయిన మీ పశుసంపదను గడ్డిపాకలలోను, మరియు మట్టి ఇండ్లలోనే వుంచవద్దు. అది అశుభ్రతనానుండుటయేగాక అగ్నిప్రమాదములకు లోనవ అవకాశమున్నది. పిరమిడ్ సిమెంటుతో మీ పశువుల దాబాలు నిర్మింపండి. అవి లభిష్టంగా శుభ్రంగా వుండి శుభ్రపరచుటకు సులభంగా వుంటాయి. పిరమిడ్ సిమెంటు శీతకాలములో అధిక వుష్ణతనము కలదును. దీనివలన మెస్తీమియా బాలా తక్కువగా సమస్యది. అంసువలన భక్షణములను (పట్టింగ్స్) తక్కువే వ్యవధిలో తొలగించి నిర్మాణకాలమును తగ్గించుకొనవచ్చును. అది బాక్టీరియాలతో ISIవారు నిర్దేశించిన ప్రమాణములను అధిగమించియున్నది.

పిరమిడ్
అంతర్నిర్మితమయిన దృఢత్వమునకు, పొడుపుకు పిరమిడ్ పెట్టినవి పేరు.
తయారుచేయువారు:
పెన్నా సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్ నగర్ P.O., కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్
బ్రాంచీలు: సికింద్రాబాద్ - బొంబాయి - హైదరాబాద్ - పట్టి - కలకత్తా - చెన్నై - కోయంబతూర్
వివరాలకు సంప్రదాయ పెంపొందించాలని
6 16



పోల్చదగిన ఏ ఇతర బ్లేడు కంటే కూడా
సూపర్ స్విష్ ఎక్కువ క్షవరముల నిస్తుంది...
నున్నగా కూడా



బ్లేడ్ టెక్నాలజీలో రెండు అమోఘమైన విజయాలు దీనికి కారణం:

మ్యాడెక్స్ I
ప్రతి క్షవరంలో తరగని మెత్తదనాన్ని అందించడానికి తరగుదలనాన్ని తొలగించగల అద్భుతమైన ఒక క్రొత్త ఏకాయన పదార్థము యొక్క పూతను బ్లేడు అంచులపై స్ప్రే చెయ్యబడింది.

మ్యాడెక్స్ II
దీర్ఘకాలము నున్నని క్షవరముల నివ్వడానికి బ్లేడు అంచులకుండ వలసిన అదనపు గట్టితనాన్ని కలించడానికి బ్లేడు లోహములోని అణునముదాయపు ప్రత్యేక నిర్మాణము మరియు మ్యాట్రిక్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ జేయబడింది

SUPER Swish STAINLESS STEEL

ఉత్పత్తి చేయువారు: సెంట్రల్ బ్లేడ్ కో. అమ్మకము చేయువారు: హోమ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ ఏజన్సీ, 13, వాల్‌చంద్ హీరాచంద్ మార్గ్ బొంబాయి-1.

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

బ్యాంకింగ్ వ్యాపారమును ప్రభుత్వము ప్రజా అవసర నిమిత్తమై ప్రకటించి యుండి, దేశము అత్యవసర పరిస్థితిలో వుంటున్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులు 28 ఫిబ్రవరి 1972 నుండి మా బ్రాంచీలలో కొన్నింటియందు చట్టవిరుద్ధముగా, పుట్టుకుండి జరుపుచున్న ఆందోళనల కారణంగా విలువైన మా ఖాతా దార్లకు మిక్కిలి అసౌకర్యము కలిగినందులకు మేము మిక్కిలి చింతించుచున్నాము.

ఈ ఆందోళనలలో భాగముగా ఆఫీసు పనివేళలలో సమూహాలుగా డీపు లేపన్ను పంపడము, నిబంధనల మేరకే పని చేయడం, నెమ్మదిగా పని చేయడం, పనినిపూర్తిగా ఆపు చేయడం వగైరా కార్యకలాపములు చేతనూ మరియు బ్యాంకుకు చెందినవిచేయుకైవ కొందరు పనివారలు, ఆఫీసర్లు పనికి హాజరగుటను ఆటంకము కలిగించువారిని బెదరించుచు ఖాతాదార్లకు మేరకు కూడా సేవలోసేందుకు ఎట్టి అవకాశము యివ్వడము లేదు.

సెంట్రల్ ఆఫీసులోను, బ్రాంచి ఆఫీసులలోనూ పనివారల కొర్కె ఏమనగా తాత్కాలిక ఉద్యోగుల నందరిని పెలవు భాగీలయందు పనిచేయువారిని ఇతర విధము కైవ తాత్కాలిక ఉద్యోగులను, వారి నియామకము ప్రస్తుతంవున్న బ్యాంకు ఉద్యోగుల యూనియన్లతో చేసుకొన్న ఒప్పందముల ప్రకారము నిర్దిష్టముగా వున్నప్పటికీ, వారిని వెంటనే తొలగించవలసిందిగా మేనేజిమెంటును కోరుతున్నారు. (కైపార్ట్‌టైమ్ సెటిల్‌మెంట్

మామూలు పరిస్థితులలో వుత్పన్నమైన అసలు అంశము, మేనేజిమెంటు ఆఫీసర్ల ఎన్నిందియొక్క సాధక బాధకముల విషయములలో కూడా వర్క్‌మెన్ యూనియన్‌ను ప్రాతినిధ్యం వహించుటను మేనేజిమెంటు గుర్తించవలయునని. కాని మేనేజిమెంటు ఆఫీసర్ల విషయమును వ్యక్తిగతంగానిని లేక ఆఫీసర్లచే ప్రాతినిధ్యము వహించు ఒక ఆర్గనైజేషన్‌ద్వారాగాని సంప్రదింపులు జరుపుటకు సుముఖత్వము కలిగి యుంటూ యూనియన్ వర్క్‌మెన్ స్టాఫ్, నాన్‌వర్క్‌మెన్ గురించి 1947పారిశ్రామిక వివాద చట్టము క్రింద ప్రాతినిధ్యము వహించరాదని మేనేజిమెంటు తలంచుచున్నది.

గుర్తింపబడిన యూనియనుకు ఇరు పక్షములకు ఆమోదకరమైన పద్ధతులలో సిబ్బంది కోర్కెల విషయములలో చర్చించి సమాధానపర్చుకొన వచ్చునని మేము వాహి యిచ్చి యున్నాము.

వర్క్‌మెన్ సిబ్బంది తగువిధమైన సరియా సంప్రదింపులచేత తమ ఆందోళనను విరమించుకొనుటద్వారా బ్యాంకు ఖాతా దార్లకు అసౌకర్యము తొలగించగలరన్న ఆశాభావము మాకు కలదు. బ్యాంకు యొక్క పురోభివృద్ధి మరియు అన్ని హోదాలలో పనిచేసే బ్యాంకు సిబ్బందియొక్క పురోభివృద్ధి కూడ విలువైన ఖాతాదార్ల యొక్క నిరంతర అభిమానము మీదనే ఆధారపడియున్నది. గతమూడు ఏండ్ల, లోనూ, బ్యాంకు చరిత్రలో యితోధికముగా పెరిగిన డిపాజిట్లు, అడ్వాన్సులు, బ్రాంచిల పెంపుదలవల్ల క్రొత్తవారి నియామకములకు, ప్రస్తుత సిబ్బందికి ప్రమోషను అవకాశములు కలుగుటకు బ్యాంకు సాధించిన ప్రగతి వలనే సాధ్యపడినది.

గుర్తింపబడిన యూనియను అనవసరమైన ఈ ఆందోళనను విరమించి, సాధారణ పరిస్థితులు తిరిగి నెలకొనేటట్లు చేయగలదనే ప్రగాఢ విశ్వాసమును మేముకలిగి యున్నాము.

మా ఖాతాదార్లు అనేకులకు ఈ సంధర్భములో కలిగిన యిబ్బందికి మేము మిక్కిలి విచారిస్తూ, మాతో సహకరించవలసినదిగా కోరుతున్నాము

మేనేజిమెంట్ ఆఫ్ ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్, 4-3-1972.

బండారు నిరసనదీక్ష

బండారు, మార్చి 5: బందర్ డివ్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. వుల్లా రెడ్డి పోలీసు చట్టంలోని 30వ సెక్షన్‌పై ఆంక్షలు విస్తూ నిన్న ఉత్తర్వు చేశారు. ఇవి 8-3-72 వరకు అమలులో ఉంటుంది. పోలీసు అనుమతి లేనిదే చట్టబద్ధంగా పూరేగింపులు, సమావేశాలు జరుపకూడదు అభ్యర్థుల ప్రచార సూరంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్నది. (స్వ.వి.)

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థికి సంస్థా కాంగ్రెస్ మద్దతు

గుంటూరు, మార్చి 5 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (సంస్థ) ప్రధాన కార్యదర్శి శ్రీ బీమిరెడ్డి నుబ్బారెడ్డి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ జి. ఏ. వి. నారాయణను బలపరచాలని ఏ. పి. సి. సి. (సంస్థ) కార్యవర్గం ఇటీవల గుంటూరులో ఏకగ్రీవంగా తీర్మానించింది.

జనసంఘం అభ్యర్థిని బలపరచడానికి కృష్ణా జిల్లా సంస్థా కాంగ్రెస్ సంఘం నిర్ణయించిన వార్త పొరబాటు. శ్రీ నారిండి జనకారావును అలాంటి ప్రకటన కావించడానికి అధికారం యివ్వలేదు. అందుచేత విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ జి. ఏ. వి. నారాయణను బలపరచి, ఆయన విజయానికి తోడ్పడ వలసిందిగా వోటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాను.

గమనిక

4వ తేది ఆంధ్రపత్రికలో తొలి పేజీలో పోలింగు పోల్గొనే అభ్యర్థులు— పార్టీల వివరాలు అన్న శీర్షికలో రేపు తేదీన జరుగనున్న ఎన్నికలో 93 స్థానాలకు ప్రస్తుత సభ్యులు పోటీ చేస్తున్నట్లు ప్రకటించబడింది. ఈ సంఖ్య 92 గా గమనించగోర్తాము. దానికింది చోటలో 94 అని ఉన్న అంకెను 93గాను, లేదా వార్తలో ప్రస్తుత జనసంఘం సభ్యులు ముగ్గురు పోటీలో ఉన్నారని ఉన్న చోట ఇద్దరుపోటీలో ఉన్నట్లుగాను గమనించగోర్తాము. (సం.)

ధన్‌బాద్, మార్చి 5 : అసోలా పెట్రోలు బావి పెద్దదయిన బొకారో ఉక్కు కర్మాగారంలో తొలి కోక్— వోవెన్ బ్యాటరీకి కేంద్ర ఉక్కు గనుల శాఖా మంత్రి శ్రీ మోహనకుమారమంగళం పోమవారం ప్రారంభోత్సవం చేస్తారు

ఇంటర్ మీడియేట్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మార్చి 5

1971 డిశంబరులో జరిగిన ఇంటర్‌మీడియేట్ పరీక్షా ఫలితాలు ఇవి :-

ఫస్ట్ డివిజన్

1159
4135 46 57
5913
12696 97 713

సెకండ్ డివిజన్

465 531 36 74 76 78 707
1032 700 56 86 810 1887
2232 52ఎ 724
3138 56 737 39 833
4381 721 41 832 962
5021 378 405 513 895
901 16 47
6792
7082 445 58 760 61
8484 795
9203 588 ఎ 99 631 33
84 984
10397 99 411 16 23 25
36 82 85 86 90 637 48 705
11025 40 40—ఎ 49 172
78 85 86 96 224 41 56 451
54 55 69 551 85 641 740
46 47
12280 97 316 22 81 413
44 47 52 644 98 99 700 02
06 08 09 10 11 12 29 773
844 45 53
13553 84 762 70

థర్డ్ డివిజన్

1 23 122 57 449 63 530
77 614 16 720—సి 940
1098 226 45 50 53 61
86 87 92 758 87 99 845
90
2196 263 302 58 86 699
754 959 78
3049 104 63 67 281 431
56 564 80 726 38 69 846
80 94
4091 139 72 251 507
679 89 718 22 75 833 95
96
5029 30 32 283 339 40
52 58 424 35 83 734 948
52
58 60 303 414 21 22 78
62 74 838 79
75 76 77 94 9
17 18 21 36 72 96 97 119
21 87 727 56 53 70 71 81
85 898 901 03 05 06
8040 147 51 227 374 76
79 83 86 90 91 92 96 97 401
02 09 11 12 13 14 16 22
24 62 59 74 81 82 85 88
